పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్

కల్వకుర్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త: పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన వెంకట్ నారాయణగౌడ్‌కు మంజూరైన రూ.1లక్ష, ఎం.నరేందర్‌కు రూ.60వేలు, కే.తరుణ్‌కు రూ.32వేలు, బాలరాజుకు రూ.48వేలు, మజీద్‌ఖాన్‌కు రూ.40వేలు, మాడ్గుల మండలం ఇర్విన్‌కు చెందిన ఎస్.విఠల్‌రెడ్డికి రూ.49వేలు, వెల్దండ మండల కేంద్రానికి చెందిన యాదమ్మకు మంజూరైన రూ.50వేలు, కొట్రకు చెందిన నాగరాజుకు రూ.23,500లు, నాగయ్యకు రూ.26వేలు, రాంచందర్‌కు రూ.1,50లక్షలు, అలివేలమ్మకు రూ.60వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మన్యంకొండలో ఘనంగా స్వామివారి శేషవాహనసేవ

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు

మన్యంకొండలో స్వామి వారి శేషవాహనసేవ నిర్వహిస్తున్న పురోహితులు

మన్యంకొండలో స్వామి వారికి హారతి ఇస్తున్న అళహరి రామకృష్ణ

దేవరకద్రరూరల్, ఆగస్టు28 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకోని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో శేషవాహనసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులను ఆదుకోవడమే తెలంగాణ రాష్ట్ర సర్కార్ లక్ష్యం

యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ సంక్షేమ పథకాలు..

పెన్షన్ మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి నిరంజన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

వృద్ధులకు చెక్కులు అందిస్తున్న మంత్రి

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న లబ్దిదారులు

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 28 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు వివిధ రకాల పెన్షన్ లను అందిస్తూ వారికి అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ రకాల పెన్షలకు సంబందించిన చెక్కులను అబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అండగా నిలిచేందుకు వివిధ రకాల పథకాల ద్వారా వృద్దాప్య, వికలాంగులు, వితంతువుల పెన్షన్లు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, ముఖ్యమంత్రి సహాయనిధి, తదితర మొత్తాలను అర్హులైన లబ్దిదారులకు అందిస్తుందని మంత్రి తెలిపారు. వనపర్తి జిల్లాలో 16వేల92 ఇండ్లు ఉన్నాయని, ప్రస్తుతం అదనంగా(1,610)మందికి నూతనంగా మంజూరు అయినా ఆసరా పెన్షన్లు మొత్తం 9వేల16 మందికి పెన్షన్లు మంజూరు చేసి అందిస్తున్నట్లు మంత్రి వివరించారు. అదే విధంగా వనపర్తి జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రూ.510 కోట్లతో 600 పడకల మెడికల్ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలతో సత్వర చికిత్స అందించేలా ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు, జిల్లా ప్రజలు సుదూర ప్రాంతాలకు చికిత్స కొరకు వెళ్లవలసిన అవసరం లేకుండా అన్ని వసతులను సమకూరుస్తున్నట్లు మంత్రి వివరించారు. వనపర్తి జిల్లా ను విద్య, వైద్యం, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్లు మంజూరు చేసినందుకు లబ్దిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కమిటీ భవనానికి ప్రొసిడింగ్ కాపీ అందజేత...

ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, ఆగస్టు28, ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో నిర్మిస్తున్న ముదిరాజ్ కమిటీ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హైదరాబాద్‌లోని తన నివాసంలో రూ.5లక్షల ప్రొసిడింగ్ కాపీని ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ్మ మాట్లాడుతూ ముదిరాజ్ కమిటీ భవనానికి సహకరించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణ పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో గొడుగు యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పురావాలి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏల్లు అవుతున్నా వ్యవహరించడం దురదృష్టకరం

విద్వేషపూరిత రాజకీయాలు దేశ భవిష్యత్‌కు ప్రమాదం

మహబూబ్‌నగర్ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్

మహబూబ్‌నగర్ బ్యూరో ఆగష్టు 28 ప్రభాతవార్త: భారత దేశంలో ముస్లింలు, దళితులు, ఆదివాసీల ఆర్థిక జీవనం మెరుగుపర్చాలంటే దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఎం ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ రిజర్వేషన్‌జాయింట్ యాక్షన్ కమిటి టీ-ఆల్‌మేవా ఆధ్వర్యంలో 75సంవత్సరాల భారత దేశం -ముస్లింల జీవన స్థితిగతులు అనే అంశంపైనిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్లు వేసినా సమగ్రంగా అమలు చేయకపోవడం వల్ల ముస్లింలపప ఆర్థికజీవనం మెరుగుపడటం లేదన్నారు. నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ మానవ సంక్షేమం గురించి ఉద్బోదించినా పాలకులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొన్ని శక్తులు విద్వేషపూరిత రాజకీయాలు, కుట్రలతో భయానక వాతావరణం సృష్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ము స్లింలపై ఉదేశపూర్వకంగా అణిచివేత కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి పరిస్థితిలో ముస్లింలు, ఆదివాసీలు, దళితులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో టీఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.ఖలీల్, ఎంఆర్‌జేఎసీ కన్వినర్ హనీఫ్ అహ్మద్, జమాతే ఉలేమా హింద్‌లీగల్ అడ్వయిజర్ మహ్మద్ అబ్దుల్‌సలీం, ఆల్‌మేవా ప్రధాన కార్యదర్శి ఫారుఖ్ హు స్సేన్, కాంగ్రేస్ అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ఆయా సంఘాల నాయకులు సలీంం, రాఘవాచారి, సమద్‌ఖాన్, ఖాజానిజాముద్దీన్, రశీద్, బాబర్‌షేక్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు మహ్మద్‌రఫీ, భాష, నర్సింహ్మలు పాల్గొన్నారు.

కుల వృత్తులకు గౌరవం పెరిగింది..

రాష్ట్ర ఎక్సైజ్ మరియు క్రీడాశాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్

సభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నూతనంగాప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శులు డైరెక్టర్లు

మహబూబ్‌నగర్ బ్యూరో, అగస్టు28, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కులవృత్తులకు గౌరవం పెరిగిందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గొల్ల కురుమలకు తమ ప్రభుత్వం 11వేల కోట్లరూపాయలను ఇచ్చిందని మంత్రి వెల్లడించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ నూతన చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొల్లకురుమలు నమ్మకానికి మారు పేరన్నారు. గొర్రెలను పోషించుకునేందుకు వేల కిలోమీటర్లు సంచార జీవనంసాగిస్తూ ఎన్నో కష్టాలను ఎదుర్కొంటు, కష్టానికి మారుపేరుగా నిలిచారన్నారు. వృత్తులను 70 ఏండ్లుగా ఎవరూ పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల వృత్తులను ప్రోత్సహించేందుకు గొర్రెలను ఇచ్చివారికి న్యాయం చేసిందన్నారు. ఉద్యోగాలు, పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, పిల్లలకు బీసీ రెసిడెన్సియల్ పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు గొల్లకురుమలకు 11వేల కోట్ల రూపాయలతఓ గొర్రెలను పంపిణీ చేశామని, రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం ఉన్న ప్రతిచోట సహకారం అందిస్తుందన్నారు. జిల్లాలో రైతు బంధు అధ్యక్షులు, ముడా డైరెక్టర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించామన్నారు. రాష్ట్ర రాజధానిలో యాదవుల కోసం5 కోట్ల రూపాయలతో యాదవ భవన్ నిర్మిస్తున్నామన్నారు. ఆయాగ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మాణం, అర్హులైన వారికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రానున్న విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో వీలైతే జిల్లాకు మరిన్ని ఎక్కువ యూనిట్లు తీసుకు వచ్చి ఎక్కువ మంది లబ్దిదారులకు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో గొర్రెలను మేపుకునేందుకు విశాలమైన భూములు, నీటి సదుపాయాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, దేవర కద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి, గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులు బాలరాజు యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటనర్సయ్య, లక్ష్మీనర్సింహ్మాయాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులుగా శాంతన్నయాదవ్, డైరెక్టర్లుప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ చైర్మన్ కేసీనర్సింహ్మలు, మార్కెట్‌కమిటి చైర్మన్ అబ్దుల్ రహామాన్, మత్స్య కారుల జిల్లా సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాతం కోసమే నా పోరాటం..

ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని కల్పించడమే లక్ష్యం..

గత పాలకులు మోరలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించి ఇదే అభివృద్ధి అన్నారు..

వచ్చే యాసంగి నాటికి సవాయిగూడెం, కిష్టగిరి, పెద్దగూడెం, దత్తాయిపల్లి, దవాజిపల్లి గ్రామాల పరిధిలోని 5వేల ఎకరాలకు సాగు నీరు..

పని చేసే వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారు..

ఖాన్ చెరువు కొత్త కాలువ నిర్మాణానికి రూ.18.66 కోట్లు మంజూరు..

రైతుల కృతజ్ఞత సభలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

అభినందన సభకు హాజరైన రైతులు

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం కోసం ఏళ్ల తరబడి సుదీర్ఘపోరాటంలో ఈ ప్రాంత ప్రజల వలసలు రైతుల గోసలు నేరుగా చూసి చలించిపోయాం. నాటి పోరాటంలో సాగు నీరే లక్ష్యంగా కృషిచేసి నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖాన్ చెరువు కొత్త కాలువ నిర్మాణానికి ప్రభుత్వం రూ.18.66 కోట్లు మంజూరు చేసినా నేపథ్యంలో ఆదివారం కిష్టగిరి దగ్గర రైతులు కృతజ్ఞత అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు కోసమే నిరంతరం పని చేస్తున్నామని గత పాలకులు మోరీ కాలువలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించి ఇదే అభివృద్ధి అంటూ ప్రజలను మభ్య పెట్టారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.25కోట్లతో చెక్‌డ్యాంలు నిర్మాణం చేయడం జరిగిందని ప్రతి ఊరికి పట్టుబట్టి సాగు నీరు తెచ్చి సస్యశ్యామలం చేయడం జరిగిందని రాష్ట్రంలో అత్యధికంగా భూగర్భజలాలు పెరిగిన ప్రాంతంగా వనపర్తి చరిత్రలో నిలిచిందని దశాబ్దాల కాలంగా అదృశ్యమైన పిట్టలు, పక్షులు, జీవరాశులు సాగు నీటి రాకతో తిరిగి కనిపిస్తున్నాయని అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్ష లేకుండా పని చేస్తున్నానని అందరు బాగుండాలి..అందులో మనం ఉండాలి అన్నదే తన ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో 216 ఆవాసాలు ఉండగా దాదాపు అన్ని గ్రామాలకు సాగు నీరు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దత్తాయిపల్లి నిండి ఖాన్ చెరువు వరకు కాల్వను తెచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి ఇరిగేషన్ శాఖలను ఒప్పించడం జరిగిందన్నారు. ఖాన్ చెరువు కాల్వను తవ్వే విషయంలో రైతులందరు సహకరించాలని వచ్చే యాసంగి నాటికి సవాయిగూడెం, కిష్టగిరి, పెద్దగూడెం, దత్తాయిపల్లి, దవాజిపల్లి, గ్రామాల పరిధిలోని 5 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం అని అన్నారు. ఇవి పూర్తి అయితే ఒక అంజనగిరి గ్రామామే సాగు నీరు అందని గ్రామంగా ఉంటుందని ఎత్తిపోతల ఏర్పాటు చేసి వచ్చే వానాకాలం నాటికి అంజనగిరికి సాగు నీరు అందించేందుకు ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో 6 చెక్ డ్యాం లను తీసుకువచ్చి కేవలం 45 రోజుల్లోనే నిర్మించడం జరిగిందని మంత్రి రైతులకు తెలిపారు. పని చేసే నాయకులను ప్రజలు గుండెలో దాచుకుంటారని సమయం వచ్చినప్పుడు వారి అభిమానాన్ని చూపిస్తారని మంత్రి తెలిపారు. నాయకుడు బతికి ఉన్నప్పుడే కాకుండా చనిపోయాక కూడా జీవించేలా అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. తిరుమలాయ గుట్ట అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు.

భవిష్యత్ అంతా రైతులదే..జడ్పీ చైర్మెన్ లోకనాథ్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని సాగు నీరు, ఉచిత కరెంట్, పెట్టుబడి సాయం ఇవ్వడంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించారని రాబోయే కాలం అంతా రైతు రాజ్యంగా రానున్నదని రైతుల భవిష్యత్ ఎంతో బాగుటుందని జడ్పీ చైర్మెన్ లోక్ నాథ్‌రెడ్డి అన్నారు. రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వాటికి మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వ్యవసాయానికి భారంగా తయారైందని ఆయన అన్నారు.

నీళ్ల నిరంజన్ రెడ్డిని వనపర్తి ఎన్నటికీ మర్చిపోదు..

టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

సాగు నీరే లక్ష్యంగా ఉద్యమించి వనపర్తి నియోజకవర్గంలో ప్రతి ఆవాసానికి సాగు నీరు అందించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి ప్రజలు, రైతులు ఏనాటికి మర్చిపోరని నీళ్ల నిరంజన్ రెడ్డి గా పేరు తెచ్చుకున్న మంత్రిని ప్రజలు మరోసారి వనపర్తి ఎమ్మెల్యే గా భారీ మెజార్టీ తో గెలిపించడం ఖాయమని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ పేర్కొన్నారు. సిదిపేట నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ బయలు దేరితే ఆయనకు తోడుగా పాలమూరు నుండి నిరంజన్ రెడ్డి బయలు దేరి ఎన్నో కష్టాలను ఎదురొడ్డి తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి నిలిచారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, రాచాల పురుషోత్తం రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్ రావు, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్ గౌడ్, జిల్లా గోర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, భాషా నాయక్, నందిమల్ల భువనేశ్వరి, జంపన్న యాదవ్, తదితరులు ఉన్నారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వీపనగండ్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త: గత అనేక సంత్సవరాల నుండి దగాపడి తెలంగాణను కాపాడుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొని 57సంవత్సరాలు దాటిన వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఆసరా పించన్లు మంజూరు చేస్తానని హామిఇచ్చి ఆమాటను నిలబెట్టుకున్న మన ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వీపనగండ్లమండలంలోని వల్లభాపూరం56, వల్లభాపురం తాండా4, తూముకుంట 106, సంగినేనిపల్లి 93, కల్వరాల137, పుల్గర్‌జర్ల69 ఆసరా వృద్దాప్య పించన్‌ల డిజిటల్ కార్డ్స్‌ను ఆయాగ్రామాలలో రచ్చకట్ట దగ్గర సమావేశం ఏర్పాటు చేసి ప్రజలు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగాపడ్డ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా వృద్దులకు ఇచ్చిన మాట ప్రకారం ఆసరా పించన్లు రెండు వేల రూపాయలు 56 సంవత్సరాలు దాటిన వారికి, వికలాంగులకు రూ.3వేలు ఇచ్చి వారికుటుంబాల పైన ఆధార పడకుండా వారి ఖర్చుల నిమిత్తం ఇచ్చి ఆదుకున్న వ్యక్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. అంతేగాక గ్రామాలలో నెలకొన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా ముందుకు సాగడం జరుగుతుందని అందులో భాగంగానే తూముకుంట నుండి చిన్న కొండూరు వైపు తూముకుంట వాగు పైన పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జిని రివైజ్ చేసి రూ.5కోట్లకు పైగా నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కల్వరాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు. పుల్గర్‌జర్ల మీదుగా శ్రీరంగాపురం కల్వరాల మధ్యలో మిగిలిపోయిన డబుల్ బీటీ రోడ్డును చేపట్టే దానికోసం మూడు కోట్లతో నిధులు మంజూరు చేయడానికి ప్రపోజల్ పంపించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం 9033పించన్లు మంజూరు కావడం జరిగిందని వీపనగండ్ల మండలంలో 899 మంజూరు కావడం జరిగిందని ఇది సంతోషంచదగ్గ పరిణామం అని ఇంకా రానివాళ్లు ఎవరైనా ఉంటే వారికి కూడా ప్రభుత్వం వచ్చే విధంగా తేదీలు ప్రకటిస్తుందని అప్పుడు అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు. కోల్లాపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ , కేటీఆర్ సహకారంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే సోమశీల సిద్దేశ్వర వంతెన నిర్మాణం మంజూరు చేయించడం సింగోటం గోపల్‌దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ మంజూరు చేయించి పనులు చేపట్టడంతో పాటు జూరాల చివరి ఆయకట్టు రైతులకు వారి పంటలు ఎండిపోకయుండా సాగునీరు అందించడం లాంటి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గత పాలకుల వైఫల్యాల కారణంగా గ్రామాలు కుంటి పడిపోయాయని ఆయన తీయబట్టారు. వారిలా మాటలు చెప్పే విధంగా చేతలతో తాము చేసి చూపిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే కాలంలో మనందరం కలిసి తాలూకా అభివృద్ధిని చేసుకుందామని దానితో పాటు మండల అభివృద్ధిని కూడా చేసుకుందామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు నిధులు ఇవ్వకపోగా ముఖ్యమంత్రి కేసీఆర్ పై తప్పుడు ప్రచారం చేసుకుంటూ కాలం వెల్లదీస్తుందని రైతులకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫి, రైతు బంధు లాంటి పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. అది సహించలేని బీజేపీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలుకుతుందని అదే జరిగితే మోటర్లకు మీటర్లు ఏర్పాటు చేసి రైతుల ముక్కు పిండీ బిల్లులు వసూలు చేస్తారని దీనిపై రైతులు ఆలోచన చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాధూరి కిరణ్ గౌడ్, ఎంపీపీ కమలేశ్వర్ రావు, రైతు బంధు అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, తూముకుంట సింగిల్విండో అధ్యక్షుడు రామన్ గౌడ్, ఎంపీడీఓ కతలప్ప, సర్పంచులు రవీందర్‌రెడ్డి, మానస మౌలాలి, రఘునాథ్‌రెడ్డి, ఆర్. మౌలాలి, ఎద్దుల అరుణ సురేందర్‌రెడ్డి,

గాంధీచౌక్ వద్ద మట్టి విగ్రహాల పంపిణి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలి

టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్

సదాశివపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: వినాయక చవితి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీచౌక్ వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు భాగస్వాములు కావాలన్నారు. మట్టిలో కలిసిపోయే విగ్రహాలనే వినియోగించి అందరు వినాయకునికి పూజలు ఘనంగా నిర్వహించి పండగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్, ఇంజనీర్ రాజేష్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, ఆకుల శివకుమార్, చౌదరి ప్రకాష్, ఇంద్రమోహన్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు అంజయ్య, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, టిఆర్ఎస్ నాయకులు ముభిన్, సమీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు

జిన్నారం, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న మినీ స్టేడియంలో ఆదివారం వన్ డే క్రికెట్ టొర్నమెంట్‌ను షురూ చేశారు. జిన్నారం గ్రామ స్థాయి టోర్నమెంట్‌ను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీడలు స్నేహానికి, ఆరోగ్యానికి దోహదపడాయని, తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించుకునే అవకాశం టోర్నమెంట్‌ల ద్వార బహిర్గతం అవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సంజీవయ్య, వార్డు సభ్యులు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఎర్పుల లింగం, శ్రీనివాస్‌గౌడ్, కొరబోయిన నరేష్, బ్రహ్మేందర్‌గౌడ్, తోట నర్సింగ్‌రావు, చిటుకుల వెంకటేష్, కొరబోయిన యాదయ్య, మల్లేష్, బాలరాజ్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పోలీస్ ఎంపిక రాత పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సిఐ

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సిఐ నవీన్‌కుమార్

సదాశివపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని భవిత జూనియర్ కళాశాల, ఉజ్వల కళాశాలలో నిర్వహించిన పోలీస్ ఎంపిక రాత పరీక్ష కేంద్రాలను ఆదివారం సిఐ నవీన్‌కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగలక్ష్మి, ప్రిన్సిపాల్‌లు బాలరాజు, కూచుని శ్రీనివాస్, రామకృష్ణ, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఆసరా పెన్షన్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త: పట్టణ శివారులోని అల్లీపూర్ గ్రామ పంచాయితీలో ఆదివారం లబ్దిదారులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. 57 సంవత్సరాలు నిండిన అందరికి టిఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్‌లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. పేద కుటుంబాలకు ఆసరా పెన్షన్‌లు ఆసరాగా ఉంటాయన్నారు. కార్యక్రమమంలో ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, పట్టణ టిఆర్‌వేస్ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, తంజీం, బిషయప్ప, నాయకులు ఇజ్రాయిల్ బాబి, హంజా అక్రమ్, మూర్తుజా, ఏషప్, దీపక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

కంది, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారులు ఆదివారం పరశీలించారు. పంటల అధిక దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నకలు అధికారులు నివృతి చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చైతన్యా, ఏఇఓ కృష్ణవేణ, గ్రామ ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

అర్హులందరికి "ఆసరా" : ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొ న్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు లో ఆదివారం నూతనంగా మంజూరు చేసిన 409 మందికి ఆసరా పింఛన్ల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి ఆసరా ఫింఛన్లు అందిస్తున్నామన్నారు. దివ్యాంగులకు నెలకు రూ. 3,016, వృద్ధులు, వితంతువులకు, ఇతర క్యాటగిరీల వారికి నెలకు రూ. 2,016 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ బి రాములు గౌడ్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న మహిపాల్‌రెడ్డి

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

పటాన్‌చెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త:

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తంగా ప్రధాన రహదారి నుంచి నాగార్జున కాలనీ వరకు జీవిర్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ. 2 కోట్లతో సిసి రోడ్డు పనులకు శ్రీకారంచుట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంద్రేశం, రామేశ్వరం, బండ, చిట్కుల్ గ్రామాల పరిధిలో 5 కోట్ల 80లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంకులు, సీసీ రోడ్లు, తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న పటాన్‌చెరువు నియోజక వర్గంలో నూతన కాలనీలు వెలుస్తున్నాయని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటగా పల్లెల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి, పట్టణాల్లో అభివృద్ధికి పట్టణ ప్రగతి కార్యక్రమాలను నిర్వహిస్తూ అభివృద్ధి కాముకుడిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేరు తెచ్చుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు సుష్మాశ్రీ వేణు గోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు సుప్రజా వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కుమార్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్వన్న శ్రీనివాస్, ఉపేందర్, మధు, ధరణి అంతిరెడ్డి, నరసింహులు,

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మహిపాల్‌రెడ్డి

మంజుల శ్రీశైలం, మాధవినరేందర్‌రెడ్డి, పాండు, దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, అంతిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బండి శంకర్ పాల్గొన్నారు.

చిట్కుల్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

పటాన్‌చెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సిసి రోడ్డు పనులు, పైప్‌లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం మధు ముదిరాజ్, జడ్పీటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సుష్మశ్రీవేణు గోపాల్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు చిల్వరి స్వన్నశ్రీను, ఇఓ కవిత, ఎంపిటిసి సభ్యులు, నాయకులు వెంకటేశ్, కృష్ణ, బుజంగం, మురళి, రాజ్‌కుమార్, యాదగిరి, ఆంజనేయులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, మాజీ ఎంపిపి శ్రీశైలం, కాలనీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

ఏడుపాయల దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

పాపన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని అమ్మవారి సన్నిదిలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడుల్లో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు ఆలయ సిబ్బందితో కలిసి తగు ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ విజయ్‌కుమార్ ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పాపన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని పొడిచాన్‌పల్లి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం పరామర్శించారు. శ్రీకాంత్‌రెడ్డి మృతిపట్ల ఆమె సంతాపం వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని కొడుపాక గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు శనివారం సాయంత్రం గ్రామ శివారులోని కుంటలో ఈతకు వెళ్లి మృత్యువాడ పడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం వారి కుటుంబాలను కలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, కొడుపాక సర్పంచ్ సంగప్ప తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గుమ్మడిదల, ఆగస్టు 28, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో తీగల శేఖర్ ముదిరాజ్‌కు యాక్సిడెంట్‌లో కాలు ఫ్రాక్చర్ అవడం జరిగింది. ఈ విషయాన్ని సర్పంచ్ రేణుక స్వామి, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శివకుమార్, ఎంపీటీసీ పర్వతమ్మ, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డితో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, గోపాల్, సురేష్, వెంకటేష్, ప్రవీణ్, గణేష్, కృష్ణ, యాదయ్య, బాలయ్య, స్వామి, సత్యనారాయణ, మల్లేష్, శేఖర్, రాములు నరసయ్య, సాయిలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కేతకీలో శ్రావణ మాస ముగింపు

ఝరాసంగం, ఆగస్టు 28, ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ సోమవారం ముగింపు పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు, అర్చకులు తెలిపారు. ముగింపు సందర్భంగా ఆలయంలో అభిషేకం, లక్ష బిల్వార్చన, అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రికి భజన ముగింపు ఉంటుందని భజన మండలి అధ్యక్షులు కేదార్ తెలిపారు. అనంతరం ఆలయానికి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చి శ్రావణ ముగింపు కార్యక్రమాన్ని విజయవంగం చేయాలన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట

చిన్నశంకరంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: టీఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజు అన్నారు. ఆదివారం మండల పరిధి కోండాపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీడీపీ నిదుల ద్వారా ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి 5లక్షలు, జడ్పీ నిదుల ద్వారా సీసీ రహదారికి వరో 2లక్షలు రూపాయలు మంంజూరు అయినట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ శశిరేఖకు నిదుల మంజూరు దృవ పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్, నాయకులు ఎల్లం, రవి, సిద్దిరాంలు, యాదగిరి, పాల్గొన్నారు.

కొండాపూర్‌లో నిధుల మంజూరు వివరాలను తెలుపుతున్న సర్పంచ్ శశిరేఖ

బస్తీ దవఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

బస్తీల్లో సుస్తీ తొలగించేందుకు దవాఖానాలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త: బస్తీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవఖానాలను ప్రారంభించారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇందిరా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ఆదివారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మించడంతో పాటు బస్తీల్లోనూ ప్రతిరోజు వైద్యులు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు ప్రైవేటు క్లినిక్లను ఆశ్రయించకుండా వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితాసోమిరెడ్డి, వైస్ చైర్మన్ బి.రాములుగౌడ్, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ హాలు ప్రారంభించిన జెడ్పిటీసీ

అంబేద్కర్ హాలును ప్రారంభిస్తున్న జెడ్పిటీసీ పంజా విజయ్‌కుమార్

నిజాంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండ కేంద్రంలోని ఒకటవ వార్డులో 30 వేల రూపాయలతో అంబేద్కర్ హాలు నిర్మాణాన్ని జెడ్పిటీసీ సొంత నిధులతో నిర్మించారు. ఈ మేరకు జెడ్పిటీసీ పంజా విజయ్ కుమార్ కాలనీ సభ్యులతో కలిసి ఆదివారం నాడు అంబేడ్కర్ హాలును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి తన వంతుగా కృషి చేస్తున్న జెడ్పిటీసీ పంజా విజయ్ కుమార్ కు కాలనీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ చప్పెట్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మదల రమేష్, నాయకులు పూర్తి అక్షయ్, కాలనీవాసులు లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి రూ. 65 వేల విరాళం

సదాశివపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: పట్టణంలోని 3వ వార్డులో డెంజర్ బాయ్స్ యూత్ గణనాథుడికి జిటిఆర్ డెవలపర్స్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు తుల్జారామ్ 65 వేల రూపాయలను తమ వంతు సహయంగా విరాళం ఆదివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంటపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని హామి ఇచ్చారు. దానికి యూత్ సభ్యులు కుమార్, సునిల్, కృష్ణకుమార్, శ్రీహరి, సతీష్, చింటు, వెంకటేశం, రవి, సిద్దాపురం సునిల్, యం.రాజు, కిషోర్, దుర్గప్రసాద్‌లు సంతోషం వ్యక్తం చేశారు.

కంగ్టి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కంగ్టి, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దామర్గిద్దా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం అర్హులైన 24 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్‌లు ఇవ్వడం జరిగింది. రూ.20 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఆసం పండరి కుమార్తెకు కళ్యాణలక్ష్మీ చెక్కును అందజేశారు. రూ. 5 లక్షలతో నిర్మించిన సైడ్‌డ్రైన్, సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా గాంధీనగర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను ఆయన చేశారు. 11 ఆసరా పెన్షన్‌లు, రూ. 20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. హైదర్ అలికి రూ. 20 సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందించారు. అదేవిధంగా జంగి (బి) గ్రామంలోనూ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి విచ్చేసిన సందర్భంగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే 30 మందికి ఆసరా పెన్షన్‌లు, 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరగింది. కళ్యాణలక్ష్మీ చెక్కులను బాగవ్వ, సుందరమ్మ లకు ఎమ్మెల్యే అందించారు. మృతి చెందిన గుండప్ప స్వామి కుటుంబాన్ని పరామర్శించి ఆయన కూతుళ్ల చదువుకు సహాయం అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే సాధు తండా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో భాగంగా అర్హులైన 9 మంది లబ్దిదారులకు సర్పంచ్ సంతోష్‌తో కలిసి ఆసరా పెన్షన్‌లు, 20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. కళ్యాణలక్ష్మి చెక్కులను కమలబాయి, జనబాయి లకు అందించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందిచడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా మన ప్రాంతంలో అభివృద్ధి నేడు జరిగిందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు, ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎస్కే గంగారాం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సిద్దు పాటిల్, మండల పార్టీ ఉపాధ్యక్షులు దత్తురావు, ఎంపీటీసీలు ముత్యాల సాయిలు, శ్రీకాంత్, సర్పంచ్‌లు సంతోష్, శంకర్, బస్వరాజ్, యాదయ్య, ఉప సర్పంచ్ సాయిలు, మండల నాయకులు కృష్ణా ముదిరాజ్, నాగన్న శెట్కార్, మాణిక్‌రెడ్డి, అశోక్ రావు, సంజీవ్ పాటిల్, అంజయ్య చారి, ఈశ్వర్, యువ నాయకులు కాలే రాజు, మహిపాల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో ఆసరా ఫెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

కంపెనీ ముందు ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వేకా కంపెనీ కార్మికుడి మృతి

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎంఆర్పీఎస్ ఆందోళన

హత్నూర, ఆగస్టు 28, ప్రభాతవార్త: హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులోగల వేకా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు లింగంపల్లి మొగులయ్య ఆకస్మాత్తుగా పడిపోవడంతో హుటాహుటిన కంపెనీ యాజమాన్యం ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స తీసుకున్న నాలుగురోజుల తర్వాత మృతిచెందడంతో వేకా కంపెనీ ముందు ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి మృతుని భార్యకు పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేయడంతో కంపెనీ యాజమాన్యం ఎనిమిది లక్షల 50 వేల రూపాయలతో, పర్మనెంట్ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ మైసాగల్ల బుచ్చేంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా కో-కన్వీనర్ గంధగల్ల ప్రసాద్ మాదిగ, మండల మాజీ కన్వీనర్ గంధ గల వీరయ్య మాదిగ, మండల కో-కన్వీనర్ దేవులపల్లి నవీన్ కుమార్ మాదిగ, నల్లోల్ల ఎల్లయ్య, గ్రామస్తులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: పేదలు అనారోగ్యానికి గురైతే మెరుగైన చికిత్సలు అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఆసరాగా ఉంటాయని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని గుంజోటి గ్రామానికి చెందిన బి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించారు. 32 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందించారు. చెక్కును అందుకున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు, సహకరించిన నాయకులు పథకం అమలు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో కంకర క్రషర్ల ఏర్పాటును విరమించుకోవాలి

-సిపియం నేత నాగేశ్వర్‌రావు

పటాన్‌చెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త: ఊట్ల, రాళ్లకత్వ గ్రామాల్లో కంకర క్రషర్ల ఏర్పాటును విరమించుకోవాలని సిపిఎం నాయకులు బి. నాగేశ్వర్‌రావు సూచించారు. ఆదివారం నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రజాభిప్రాయం సేకరణ అంటూ నిర్వహించిన సభకు రైతులు వచ్చి అభిప్రాయాలను వెల్లబుచ్చితే పోలీసులు లాఠీలకు పనికల్పించడం దారుణమని మండిపడ్డారు. క్రషర్ల ఏర్పాటుతో పంటపొలాలు నాశనం అవుతాయని చెప్పారు. క్రషర్ల ఏర్పాటుకు రైతులు చేస్తున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని భరసా ఇచ్చారు. భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో సీపీఎం పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు.

సిద్ధివినాయకుడికి హద్నూర్ భక్తుల పూజలు

-ఆలయంలో భక్తుల అన్నదానం

న్యాల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: శ్రావణ మాసం ముగింపును పురష్కరించుకుని మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్ధివినాయకుడికి మండలంలోని హద్నూర్ గ్రామ భక్తులు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు. శ్రావణ మాసాన్ని పురష్కరించుకుని ప్రతి నిత్యం ఉదయం 5.30 గంటలకు గ్రామానికి చెందిన 23 మంది భక్తులు నిత్యం ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం గత మూడు సంవత్సరాలు ఆనవాయితీగా వస్తోంది. ఈమారు సైతం గ్రామ భక్తులు సిద్ధివినాయకుడి ఆలయానికి చేరుకుని అర్చకులు మోహన్‌రావు, ప్రకాశ్, వినోద్‌లు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసం ముగింపును పురష్కరించుకుని ఆదివారం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు.

మంగళవారం హద్నూర్ గణపతి వద్ద...

శ్రావణ మాసాన్ని పురష్కరించుకుని మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ వరసిద్ధి వినాయకుడి ఆలయంలో హద్నూర్ గ్రామానికి చెందిన భక్తులు నిత్యం ఉద